ప్రజా సమస్యల పరిష్కారమే
ఎజెండగా 'ప్రజాపక్షం' దినపత్రిక



వివరాలు మెయిన్‌లో...


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం 05 | జనవరి, 2026 | పేజీలు :08


## నాణ్యతతో సకాలంలో పనులు పూర్తి
### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**భూపాలపల్లి పట్టణ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ కాలనీ, మంజూరునగర్ లో ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ బ్యాలెన్స్ పనులు, ఆడిటోరియం బ్యాలెన్స్ పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భూపాలపల్లి నియోజకవర్గంను రాష్ట్రం లోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. భవిషత్తు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. సదరు గుత్తేదారు పనులను సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లా వత్ దేవన్, జిల్లా నాయకులు అప్పం కిషన్, సాంబమూర్తి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బండల మల్లన్న
# జాతర మహోత్సవం



**ప్రజాపక్షం/ పటాన్‌చెరు:** మల్లన్న స్వామి ఆశీస్సులత ప్రజలందరూ సుబిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ కేతక రేణుక ఎల్లమ్మ, మల్లిఖార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన స్వామి వారి కళ్యాణ మహోత్సవం జాతరలో ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు జాతరలు ప్రతీక అన్నారు. నియోజకవర్గంలో నూతన దేవాలయలతో పాటు పురాతన ఆలయాల జీర్ణోద్దారణకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ సీనియర్ నాయకులు గూడెం మదుసూదన్ రెడ్డి ,ఆలయ కమిటీ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, శ్రీదర్ చారి, చంద్రశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**ముత్తంగిలో చర్చి ప్రహరీ గోడ ప్రారంభోత్సవం**

పటాన్చెరు నియోజకవర్గంలోని ముత్తంగి డివిజన్ పరిదిలోని డివైన్ వర్డ్ సెంటర్ చర్చి ఆవరణలో నూతనంగా నిర్మించిన ప్రహారీ గోడను స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో భక్తులతో కలిసి నూతన సంతవ్సర శుభాకాంక్షలు తెలిపారు. ఏసుప్రభు కృపతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించినట్టు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉపేందర్, సీనియర్ నాయకులు పాండు, శ్రీనివాస్ , మేరాజ్, ఖాన్, రామకృష్ణ, ,రవి. ,చర్చి పాస్టర్ సిరిల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నాసరికంగా సిసి రోడ్డు
# కంకర డస్ట్ పొడి



నామ మాత్రంగా ఇసుక అప్పుడే పగుళ్ళు



**ప్రజాపక్షం/రేగోడ్:** మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో నిర్మిస్లున్న సిసి రోడ్డు నాసరికంగా జరుగుతుందిని ఇసుక తక్కువ కంకర డస్ట్ పొడి ఎక్కువ వాడడంతో రోడ్డు అపుడే పగుళ్ళు ఏర్పడుతున్నాయని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు రేగోడ్ ఎస్సీ కాలనీ నుంచి పెద్ద శంకరం పేట రోడ్డు వరకు సిసి రోడ్డు నిర్మాణంకు దాదాపు 10 లక్షలు మంజూరైంది ఈ రోడ్డ పనులు చేయావలసిన కాంట్రాక్టర్ అధికారుల అండదండతో నాసిరకంగా వేస్తున్నారు ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి రోడ్డు పనులు పార్షిలించి ఇసుకతో వెయ్యాలని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తిత్వం చేస్తున్నారు

## మున్సిపల్ ఎన్నికలకు ప్రభుత్వం కసరత్తు



వివరాలు మెయిన్‌లో...

# సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా కేతిరి లక్ష్మిరెడ్డి ఏకగ్రీవం

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** భీమదేవరపల్లి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా గాంధీ నగర్ సర్పంచ్ కేతిరి లక్ష్మి రెడ్డి సర్వసభ్య సభ్యుల సమ్మతితో ఏకగ్రీవంగా ఎన్నిక కాబడ్డారు. ఉపాధ్యక్షులు గా గద్ద కుమారస్వామి యాదవ్ కొప్పూరు సర్పంచ్, బోయిని మహేష్ యాదవ్, గజ్జెల సృజన రమేష్, గుగులోతు పూర్ణిమ రాజు నాయక్ ఎన్నుకోబడ్డారు. ప్రధాన కార్యదర్శిగా శిక ప్రదీప్ సంయుక్త కార్యదర్శులు గా నేతుల చంద్రమోహన్ యాదవ్, బొల్లంపల్లి అజయ్ కుమార్, కొర్ర గోపాల్, వంగ తిరుమల సురేష్ గౌడ్, మండల రజిత మహేష్, కోశాధికారిగా దప్పు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యుడిగా గడ్డం సుజాత రఘుపతి రెడ్డి, ఉరడి భారతి జైపాల్ రెడ్డి, గూడెల్లి కల్పన తిరుపతిరెడ్డి, భూక్య సునీత, ముద్దసాని మమత సదానందం, సిద్ధమల్ల రామ రమేష్, మ్యకల వెంకన్న యాదవ్, బొల్లి మానస ప్రశాంత్, గోలగాని తిరుపతి గౌడ్ ఎన్నికయ్యారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రదానం

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని పీచర గ్రామంలో అక్టోబర్ 18 న ప్రారంభమైన రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ జనవరి 4 న ముగింపు రోజు సంధర్భంగా గ్రామసర్పంచ్ మరిజె అనితనర్సింగారావు టాస్ వేసి క్రికెట్ ప్రారంభించారు ఈక్రికెట్ టోర్నమెంట్లో ఫైనల్ మ్యాచ్లు రాజవరం, పీచర గ్రామాలు తలపడగా రాజవరం మొదటి విజేత,రెండవ విజేత పీచర,మూడవ విజేత వేలేరు గ్రామాలు నిలిచాయి,మొదటి విజేత రాజవరం క్రికెట్ కప్తోపాటు మొదటి బహుమతి రూ.30,000,పీచర ద్వితీయ బహుమతి రూ.20,116,వేలేరు తృతీయ బహుమతి రూ.10,116 గెలుచుకోగా విజేతలకు గ్రామమాజీఉపసర్పంచ్ రఘునామకుల శ్రీధర్రెడ్డి,కొయ్యడ మహేందర్, జంపయ్య,ప్రమోద్రెడ్డి,బహుమతులు ప్రధానం చేయడం జరిగింది కార్యక్రమంలో పీచర సమ్మక్క సారక్క మాజీచైర్మన్ ఎల్లయ్య,మారబోయిన రాజు,క్రికెట్ టీమ్ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమతులు చేయించిన సర్పంచ్

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని కమ్మరిపేట గ్రామపంచాయితీకార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెలో వచ్చిన ఫిర్యాదుల మేరకు కమ్మరిపేట నుండి వేలేరుకు వెళ్లు బైపాస్ రోడ్డు గుంతలమయం కాగా ఆదివారం రోడ్డుపై మొరం పోయించి చదును చేయడం జరిగిందని సర్పంచ్ జోడుముంతల కిరణ్ తెలిపారు.ఈసంధర్భంగా సర్పంచ్ జోడుముంతల కిరణ్ మాట్లాడుతూ గ్రామఅభివృద్ధికోసం అనునిత్యం కృషిచేస్తానని ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు గ్రామసమస్యల పరిష్కారం కోసం ఫిర్యాదుల పెట్టెను ప్రారంభించగా గ్రామస్తులు చేసిన ఫిర్యాదు మేరకు బైపాస్ రోడ్డుకు మరమతులు చేయడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ కిరణ్,ఉపసర్పంచ్ సూర్యనారాయణ,మాజీసర్పంచ్ అమర్సింగ్,కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకుడు జోడుముంతల సంపత్,నవీన్,పంచాయితీకార్యదర్శి సౌజన్య,వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వెనిజులా అధ్యక్షుడు మధురో అక్రమ అరెస్టును ఖండించాలి

### సిపిఐఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య



**ప్రజాపక్షం / వరంగల్ :** అమెరికా అధ్యక్షుడు ట్రంపు వెనిజులా దేశాధ్యక్షుడు అయిన మధురోను నిన్న రాత్రి అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉర్సు గుట్ట వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య మాట్లాడుతూ అమెరికా ఇతర దేశాల మీద పెత్తనం చేయడాన్ని ఖండించారు. ప్రతి దేశానికి తన సార్వభౌమత్వం ఉంటుందని దేశాధ్యక్షుడు మంచివారా, చెడ్డవారా అనేది ఆ దేశ ప్రజలు తేల్చుకుంటారని మధ్యలో అమెరికా పెత్తనమేందని ప్రశ్నించారు. అమెరికా చూపంత వెనిజులాలోని చముర బావుల మీద ఉన్నాయని ఏ విధంగానైనా ఆ చముర బావులను, ఆ దేశంలో ఉన్న ఖనిజ సంపదను ఆక్రమించాలని ఉద్దేశంతోనే అమెరికా ఈ దాడికి పాల్పడిందని విమర్శించారు. ఇది అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధమని, పేర్కొన్నారు. అమెరికా దుష్టత్వాన్ని ఖండిస్తున్నామని ప్రజలందరూ వెనుజులాకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వలదాసు దుర్గయ్య, యారా ప్రశాంత్, ధర్మారపు సాంబమూర్తి రాజు, సంపత్, బద్రి, సన్నీ, ఉదయశ్రీ, స్వాతి, శంకర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్సిని వెంటనే ప్రకటించాలి

**ప్రజాపక్షం / నర్సంపేట :** పిఆర్సి ని వెంటనే ప్రకటించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కందగట్ల రమేష్ డిమాండ్ చేశారు. టిఎస్ యుటిఎఫ్ నర్సంపేట మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన మహాసభలో టిఎస్ యుటిఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భాంగా రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు రోజురోజుకు పెండింగ్లో పేరుకుపోతున్నాయని, ఎంతోకాలంగా ఉపాధ్యాయ లోకం నిరీక్షిస్తున్న పిఆర్సి ని వెంటనే ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పెండింగ్ లో ఉన్న డి ఎ లన్నింటినీ, ఇతర బిల్లులను సత్వరమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏ ప్రొఫెషన్ లో లేని విధంగా సుదీర్ఘ కాలం విద్యా బోధన సేవలను అందిస్తున్న ఉపాధ్యాయులను టెట్ పేరుతో వేధించడం తగదని బోధన అనుభవాన్ని వంచించడమే అవుతుందని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ సమస్య పట్ల సానుకూల వైఖరి తో పరిశీలించి త్వరితగతిన సర్వీస్ టీచర్స్ కు టెట్ నిబంధన రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవడానికి అధ్యయనం అధ్యాపనం సామాజిక స్పృహతో టిఎస్ యుటిఎఫ్ ఎల్లవేళలా కృషి చేస్తుందని ఉపాధ్యాయుల శ్రేయస్సే పరమావధిగా ఉద్యమాలను నిర్మించి ముందుకు సాగుతుందని అన్నారు. నర్సంపేట మండల శాఖ అధ్యక్షులుగా ఎండి రాయబోస్, ప్రధాన కార్యదర్శిగా పి కుమారస్వామి, కోశాధికారిగా బి. అర్జున్ సాగర్, ఉపాధ్యక్షులుగా హర్షియా, మహిళా ఉపాధ్యక్షులుగా ఏ చంద్రకళ, మండల కార్యవర్గ సభ్యులుగా చంద్రశేఖర్, రమేష్, శ్రావణ్, రాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# మున్సిపాలిటీపై కాషాయ జెండా ఎగరవేస్తాం



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట మున్సిపాలిటి పై కాషాయ జెండా ఎగరవేస్తామని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పట్టణ ముఖ్య నాయకుల సమావేశంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న మున్సిపాలిటీ ఎన్నికలకు నర్సంపేట నియోజకవర్గ నాయకులు సంసిద్ధం కావాలని కోరారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కంభంపాటి పుల్లారావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహ రాములు , జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ , పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, సీనియర్ నాయకులు కునమల్లా పృథ్వీరాజ్ , మల్యాల వినయ్ , జిల్లా కౌన్సిల్ మెంబర్స్ గంగిడి మహేందర్ రెడ్డి , పొదిల్లా రాంచందర్ , శీలం సత్యనారాయణ , బాల్నే జగన్ , మాజీ కౌన్సిలర్ వీరన్న , పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, బిజెవైఎం జిల్లా, నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య ముసుగులో ప్రత్యక్ష దాడి

**ప్రజాపక్షం / నర్సంపేట :** వెనిజులా దేశ అధ్యక్షుడు మధురోని అరెస్టు చేయడాన్ని, వెనుజులాపై యునైటెడ్ స్టేట్స్ యొక్క సైనిక దూకుడు, బెదిరింపులను అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వంగల .రాగసుధ మాట్లాడుతూ వెనిజులా అధ్యక్షుడు మధురో దంపతులపై అమెరికా అక్రమ చర్యలు ఖండించాలని, ప్రపంచాన్ని తన ఆధిపత్యంలో ఉంచుకోవాలనే లక్ష్యంతో అమెరికా అనుసరిస్తున్న సామ్రాజ్యవాద విదేశీ విధానం మరోసారి బహిరంగమైందని, వెనిజులా ప్రజలు ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎన్నుకున్న అధ్యక్షుడు నికోలాస్ మధురోను, అతని సతీమణిని అక్రమంగా అరెస్టు చేయడం అనేది కేవలం ఒక దేశంపై దాడి మాత్రమే కాదు అని, అంతర్జాతీయ రాజకీయ వ్యవస్థపై, సార్వభౌమత్వ సూత్రాలపై చేసిన బహిరంగ దాడి అని అన్నారు. ఐక్యరాజ్యసమితి చార్టర్ ప్రకారం ప్రతి దేశానికి తన రాజకీయ వ్యవస్థను, ప్రభుత్వాన్ని నిర్ణయించుకునే హక్కు ఉందని, కానీ అమెరికా తనను తాను ప్రపంచ పోలీస్ గా ప్రకటించుకుని, తనకు నచ్చని ప్రభుత్వాలను కూల్చడం, ఆ దేశాలపై ఆంక్షలు విధించడం, నాయకులను నేరస్తులుగా ముద్రవేయడం వంటి చర్యలకు పాల్పడుతోందని, ఇది నియమాల ఆధారిత అంతర్జాతీయ వ్యవస్థను అమెరికానే ధ్వంసం చేస్తున్న దుష్ట రాజకీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక దేశాధ్యక్షుడిని, అతని కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని అంతర్జాతీయ చట్టాలను పక్కన పెట్టి చర్యలు తీసుకోవడం రాష్ట్రాధికారం అనే మూలసూత్రానికే సవాల్ గా మారిందని, రేపు ఇది ఏ దేశానికైనా వర్తించవచ్చు అని, అందుకే ఇది వెనిజులా సమస్య మాత్రమే కాదు , ప్రపంచంలోని అన్ని స్వతంత్ర దేశాలకు సంబంధించిన హెచ్చరిక భావించాలని, ప్రపంచంలో బహుళ ధ్రువాల దిశగా రాజకీయాలు మారుతున్న ఈ సమయంలో, ఇది అంతర్జాతీయ శాంతికి, దేశాల మధ్య సహకారానికి ప్రమాదకరం అని అన్నారు. మధురో దంపతులపై చేపట్టిన అక్రమ చర్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని, వెనిజులా సార్వభౌమత్వాన్ని గౌరవించాలని, ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ సంస్థలు అమెరికా దౌర్జన్యంపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలని, ప్రపంచ ప్రజాస్వామ్యాన్ని నిజంగా నమ్మే దేశాలు, ప్రజాసంఘాలు, విద్యార్థులు, యువత ఈ సామ్రాజ్యవాద రాజకీయాలకు వ్యతిరేకంగా ఐక్యంగా నిలవాల్సిన సమయం ఇదని, అంతర్జాతీయ న్యాయం సామ్రాజ్యవాదానికి లోబడకూడద అన్నారు.

# బిఆర్ఎస్లో చేరిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/రాయపర్తి:**మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎనబోతుల దేవేందర్(మండల పార్టీ ఉపాధ్యక్షులు), పట్నం సురేష్(గ్రామ పార్టీ యూత్ అధ్యక్షులు), లింగాల అఖిల్, రాచకొండ శ్రీనివాస్ చారిలు రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు సమక్షంలో హన్మకొండలోని ఆయన నివాసంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు దేవబోయిన ఉపేందర్, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సాయిలు మరణం యావత్ ప్రజానీకానికి తీరని లోటు

**ప్రజాపక్షం/రాయపర్తి:**కామ్రేడ్ చిన్నపాక సాయిలు మరణం యావత్ ప్రజానీకానికి వారి కుటుంబానికి తీరని లోటని ఎంసిపిఐ(యూ) మండల కార్యదర్శి గుగులోత్ అరుణ్ నాయక్ అన్నారు. మండలంలోని సన్నూరు గ్రామానికి చెందిన ఎంసిపిఐ(యూ) పార్టీ సీనియర్ నాయకులు చిన్నపాక సాయిలు ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి 10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి గుగులోత్ అరుణ్ నాయక్ మాట్లాడుతూ కడదాకా కమ్యూనిస్టు నాయకుడిగా ప్రజా సమస్యల మీద పోరాడిన విప్లవ వీరుడు అని అన్నారు. సన్నూరు గ్రామంలో సాయిలు జ్ఞాపకార్థంగా స్థూపాన్ని కూడా ఏర్పాటు చేస్తామని అరుణ్ నాయక్ అన్నారు. సన్నూరు సర్పంచ్ రజిత, రాంబాబు, నాయకులు కాయిత వెంకన్న, బుర్కా యాకయ్య, ఆంబోతు మల్లేశం, గుగులోతు లక్పతి, కోటియా నాయక్, రాములు, పాల్గొన్నారు.

# గ్రామీణ జీవితంలో ముందస్తు మొక్కుల సాంప్రదాయం

**ప్రజాపక్షం/నెక్కొండ:**తెలంగాణ గిరిజన సంస్కృతికి ప్రతీకగా నిలిచే మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను దృష్టిలో పెట్టుకొని గ్రామీణ ప్రజానీకం పాటించే ఆచారాల్లో ముందస్తు మొక్కులు ఒక ముఖ్యమైన సాంప్రదాయం. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే మేడారం జాతరకు సిద్ధమయ్యే క్రమంలో మండలంలోని మెజార్టీ గ్రామాల ప్రజలు ముందుగానే మొక్కులు చెల్లించుకుంటు తమ భక్తిని చాటుకుంటున్నారు. గ్రామీణ కుటుంబాలు వేములవాడ రాజన్న, కొమురవెల్లి మల్లికార్జున స్వామి వంటి దేవస్థానాలలో మొక్కులు తీర్చుకొని అనంతరం మేడారానికి వెళ్లేందుకు సంపూర్ణంగా సిద్ధమవుతుంటారు. ఈ ప్రయాణం, పూజలు, మొక్కుల నిర్వహణ అన్ని కలిసి కుటుంబాలపై గణనీయమైన ఆర్థిక భారాన్ని మోపుతున్నప్పటికీ భక్తి ముందు ఆ భారాన్ని తక్కువగానే భావిస్తున్నారు. తరతరాలుగా కొనసాగుతున్న విశ్వాసానికి, ఐక్యతకు ప్రతీక. ఈ సాంప్రదాయం గ్రామీణ ప్రజల ఆర్థిక పరిస్థితులను కూడా ప్రతిబింబిస్తుంది. కష్టపడి సంపాదించిన సొమ్ములో భాగాన్ని దేవతల సన్నిధికి అంకితం చేయడం వారి ఆధ్యాత్మిక నిబద్ధతను స్పష్టం చేస్తుంది. ముందస్తు మొక్కులు చెల్లించి ఈ సాంప్రదాయం గ్రామీణ ప్రజల నమ్మకానికి, జీవన విధానానికి, సామూహిక విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనం అని చెప్పవచ్చు.

# దోరవారి తిమ్మాపురంలో స్వెట్టర్ల పంపిణీ



**ప్రజాపక్షం/గూడూరు;** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మట్టెవాడ గ్రామం దొరవారి తిమ్మాపురంలో నిరుపేద ఆదివాసి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు బుడిగె సతీష్ గౌడ్ స్వెట్టర్లను పంపిణి చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న అదివాసీ నిరుపేదలను చలి తీవ్రత నుంచి ఆదుకోవడానికి స్వెటర్లు ను అందించినట్లు బుడిగె సతీష్ గౌడ్ తెలిపారు. ఈసందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకులు సతీష్ గౌడ్ మాట్లాడుతూ గూడూరు మడలంలోని 41 గ్రామ పంచాయతీ పరిధిలో నిరుపేదలను గుర్తించి నాద్రుష్టికి తీసుకోస్తే నావంతు ఎంతైనా సాయం చేస్తానని ఈసందర్భంగా తెలిపారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఆధ్వర్యంలో గ్రామాలు అభివృద్ధి జరుగుతుందని ఆయన తెలిపారు త్వరలో జరిగే జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు అన్నారు. మట్టెవాడ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వాసం వీరస్వామి శ్రీహనుమాన్ తండా సర్పంచ్ అజ్మీర రమేష్ నాయక్ భూపతి శ్రీను ధనసరి రమేష్ పెనుక మహేందర్ శ్రావణ్ కుమార్ శ్రీదర్ శర్మ ఈసం గణేష్ పూణెం లోకేష్ పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలకు పండుగలు ప్రతీక

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**సంస్కృతీ సంప్రదాయాలకు పండుగలు ప్రతీకగా నిలుస్తాయని గ్రీన్‌వుడ్ పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆదివారం మండలకేంద్రంలోని గ్రీన్‌వుడ్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో రంగు రంగుల ముగ్గులు,వివిధ రకాల ఆహ్లాదకరమైన కార్యక్రమాలు,భోగి మంటలు,పాలపొంగులు,హరిదాసులు, గాలి పటాలు,సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణం కల కలలాడింది.విద్యార్థులు సృజనాత్మకత,కళా ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు.విద్యార్థులు తమ తల్లుతో కలిసి ప్రకృతి దృష్యాలు,పండుల విశిష్టతను ప్రదర్శించే ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో భారతీయ సంస్కృతీ సంప్రదాయయాలపై అవగాహన పెంపొందిస్తాయని అన్నారు.అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి మచ్చ సౌజన్య 2016,రెండవ బహుమతి చల్లూరి కళ1516,మూడవ బహుమతి పోటు రజిని 1016 నగదుగా అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చీర్ల శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మండల మైనారిటీ అధ్యక్షుడిగా షేక్ మునవర్

**ప్రజాపక్షం/కాటారం;**మండల మైనారిటీ సెల్ అధ్యక్షునిగా షేక్ మునవర్ ఎన్నికయ్యారు.ఆదివారం మండలకేంద్రంలోని అయ్యప్ప ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ మంథని ఇంచార్జి పుట్ట మధు ప్రకటించారు.ఈ సందర్భంగా షేక్ మునవర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని,అన్నివర్గాల ప్రజలను ఏకం చేసి పార్టీ గెలుపునకు కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన నాయకులు,మాజీ సద్పి చైర్మెన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్,మాజీ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్,మండల ఇంచార్జి అధ్యక్షుడు జోడు శ్రీనివాస్,కాటారం సర్పంచ్ పంతకాని సదవలి,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

***మైనారిటీ యువజన అధ్యక్షుడిగా ముబీన్**

బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మైనారిటీ యువజన అధ్యక్షునిగా ముబీన్‌ను పార్టీ మంథని నియోజక వర్గ ఇంచార్జి పుట్ట మధు ప్రకటించారు.ఈ సందర్భంగా ముబీన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవిని ఇచ్చిన పుట్ట మధుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ తాను పార్టీ బలోపేతానికి అన్ని వర్గాలతో కలిసి కృషి చేస్తానని అన్నారురాబోయో రోజుల్లో పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు.తన నియామకానికి సహకరించిన నాయకులు,మాజీ జడ్పిచైర్మెన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్,తోట జనార్ధన్,జోడు శ్రీనివాస్,సర్పంచ్ పంతకాని సడవలి,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## భారత రాజ్యాంగ స్ఫూర్తి రక్షణ ఉద్యమంలో ఇస్కఫ్ పాత్ర అమోఘం

**ప్రజాపక్షం/హనుమకొండ :** దేశంలో రాజ్యాంగ విలువలైన ప్రజాస్వామ్యం, న్యాయవ్యవస్థ, లౌకిక విధానం, అందరికీ విద్య, వైద్యం, సమ న్యాయము, సంస్కృతుల మధ్య పరస్పర గౌరవం పరిరక్షింపబడాలని ఇండియన్ కల్చరల్ కోఆపరేటివ్ సొసైటీ ఉద్యమిస్తుందని హైకోర్టు న్యాయవాది,రాష్ట్ర ఇస్కఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కడారి ప్రభాకర్ రావు తెలిపారు. ఆదివారం ఎర్రం శెట్టి రాఘవరావు అధ్యక్షతన హనుమకొండలోని హరిత హోటల్లో ఇస్కఫ్ జనరల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కడారి ప్రభాకర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగ స్ఫూర్తి పరిరక్షణ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో భిన్న సంస్కృతులు, అనేక ప్రాంతాలు,విభిన్న భాషలు, మతాలు ఉన్న ఈ విశ్వంలో ఐక్యత స్నేహ బంధాలను పెంపొందించుటకు ఇస్కఫ్ కృషి చేస్తుందన్నారు. వెనుజులా దేశ అధ్యక్షుడిని వారి సహచరులని ఎత్తుకెళ్లడం అంతర్జాతీయ గుండాయిజం అని తీవ్రంగా ఖండించారు. వెనిజులా పై బాంబుల వర్షాన్ని వెంటనే నిలిపివేయాలని బందీలోకి తీసుకున్న వెనుజులా అధ్యక్షుడిని, అతని భార్యను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 11న హైదరాబాదులో ఇస్కఫ్ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు.జాతీయ ఇస్కఫ్ మహాసభలు తమిళనాడులోని చెన్నైలో జనవరి 30, 31 ఫిబ్రవరి 1 తేదీలలో జరగబోతున్నాయని, అధిక సంఖ్యలో పాల్గొని సభలను విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వల్లి ఉల్లాకాద్రి, జిల్లా నాయకులు దొమ్మాటి ప్రవీణ్ కుమార్, ప్రొఫెసర్ సమ్మయ్య,ప్రొఫెసర్ రవీందర్, న్యాయవాది భీమనాదం శ్రీనివాస్, కామెర వెంకటరమణ, కేడల ప్రసాద్, గోలి సురేందర్ రెడ్డి, మద్దెల కుమారస్వామి, మాదాసి బాబు తదితరులు పాల్గొన్నారు అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కమిటీ గౌరవ అధ్యక్షులుగా పి సమ్మయ్య, ప్రొఫెసర్ పి. రవీందర్, జిల్లా అధ్యక్షులుగా ఎర్రం శెట్టి శ్రీ రాఘవరావు,ఉపాధ్యక్షులుగా దొమ్మాటి ప్రవీణ్ కుమార్, వి. శ్యామ్ కిషోర్, అనుమాండ్ల రమేష్, ఆర్. ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా నేదునూరి రాజమౌళి, సహాయ కార్యదర్శులుగా మదాసి బాబు, వి. శ్రీరాములు,ప్రదీప్ కుమార్ గూడెం సునీత,కోశాధికారిగా ఎండి ఉస్మాన్ పాషా,8 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## విధులకు హాజరు కానీ వార్డెను సస్పెండ్ చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు దీకొండ భరత్

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**మండల కేంద్రంలోని ఎస్సి బాయ్స్ హాస్టల్‌లో రెగ్యులర్‌గా రాక విద్యార్థులకు వార్డెన్ పేరు తెలియని వారు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు దీకొండ భరత్ అన్నారు. మండలంలోని వివిధ హాస్టళ్లు సర్వే చేయడం జరిగిందన్నారు. ఎస్సి బాయ్స్ హాస్టల్‌లోనే విద్యార్థులను పట్టించుకోవడం లేదని వారన్నారు. అదేవిధంగా విద్యార్థులు బాత్రూంలు ఒక్కటి కూడా పూర్తిగా పనిచేయడం లేదని వారన్నారు. అదేవిధంగా వంట ఉండడానికి ఒక్కరూ కూడా లేక వంటలు వర్షానికి నానుడు ఎండకు ఎండుడు, కనీసం వాటర్ ట్యాబ్లు కూడా స్నానాలు చేసే దగ్గర



పాకురు, పాకురు ఉండడం వలన గతంలో పలుమార్లు వార్డెన్‌కు చెప్పిన కానీ విద్యార్థుల సమస్య పట్టించుకోవడం లేదని వారు అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ యొక్క హాస్టల్ వార్డెన్‌ని విచారణ జరిపి విధుల నుండి తొలగించాలని వారు అన్నారు. లేని పక్షంలో హాస్టల్‌లో ఉన్న విద్యార్థులను సమీకరణ చేసి భవిష్యత్తులో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

## ప్రపంచానికి ఆదర్శం కామ్రేడ్ సీతారాం ఏచూరి

**ప్రజాపక్షం/మహబూబాబాద్:**ప్రపంచం గర్వించదగ్గ ఉద్యమ నేత కమ్యూనిస్టు నాయకుడు సీతారాం ఏచూరి అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని కురవి రోడ్డులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో, నిరుపేదలు వేసుకున్నటువంటి భూ పోరాట కేంద్రానికి ఆదివారం సిపిఎం పార్టీ, జాతీయ మాజీ కార్యదర్శి సీతారాం ఏచూరి పేరు పెట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సాధులు శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దేశం గర్వపడే నేత సీతారాం ఏచూరి లాంటి మహనీయుని పేరు, ఎన్నో త్యాగాలు ఉద్యమాలు చేసి సాధించుకున్న, ఈ కాలనీకి పెట్టుకోవడం ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ భూ పోరాట కేంద్రం నాడు రజాకార్ల మీద తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఎలా అయితే నిర్వహించారో, అదే స్ఫూర్తి తోటి భూ బకాసురులు, భూ కబ్జాదారుల నుండి, ఎర్ర జెండా పక్షాన, పేద బడుగు బలహీన వర్గాలు, పోరాటాలను నిర్వహించి, ఉద్యమ ఊపిరిగా పోరాటాలు సాధించుకోవడం జరిగిందని, ఎన్ని నిర్బంధాలు చేసిన, కబ్జాదారుల నుంచి, ప్రభుత్వం నుండి, నిర్బంధాలు, ఎదురొడి నిలిచి మనం నైతిక విజయం సాధించామని, సాధుల శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, గుడిగంటి రాజన్న, ఆకుల రాజు, పట్టణ కమిటీ సభ్యులు రావుల రాజు, చీపిరి యాకన్న, చాగంటి భాగ్యమ్మ ఎండి రజాక్, గౌని వెంకన్న, వీరిని సుధాకర్, లాలయ్య, శాఖా కార్యదర్శులు, పార్టీ సభ్యులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లు సేవాభావంతో రాణించాలి

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** కక్షలు కార్పణ్యాలకు తావివ్వకుండా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన పద్మశాలి ప్రజా ప్రతినిధులు సేవాభావంతో పనిచేసి రాణించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ మేయర్ గుండు సుధారాణి పిలుపు నిచ్చారు.పద్మశాలి జర్నలిస్టుల అసోసియేషన్,పద్మశాలి డాక్టర్స్ అసోసియేషన్,పద్మశాలి విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ సంయుక్తంగా ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులను 'విక్టరీస్ ఫెలిసిటేషన్' నిర్వహించారు.హంటర్ రోడ్ లోని వేద బంక్వేట్ హాల్ జరిగిన ఈ కార్యక్రమానికి పద్మశాలి జర్నలిస్టుల అసోసియేషన్,గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ మేయర్ గుండు సుధారాణి,వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు వన్నాల శ్రీరాములు లు హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు,అఖిల భారత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్,స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి నరెంద్ర కుమార్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ పదవి కీలకమని అన్నారు.కార్యక్రమంలో పద్మశాలి జర్నలిస్టుల అసోసియేషన్ ప్రతినిధులు చెరుకు వేణుప్రసాద్,బండారి ప్రమోద్ కుమార్,దాసరి ధనుంజయ లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి పద్మశాలి జర్నలిస్టుల అసోసియేషన్ కోశాధికారి,తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి వేముల సదానందం నేత స్వాగతోపన్యాసం చేశారు.

## అనారోగ్యంతో బాధపడుతూ హోటల్ శంకర్ మృతి

**ప్రజాపక్షం/ఖానాపూర్:**ఖానాపురం గ్రామానికి చెందిన హోటల్(తూనం) శంకర్ మండల, గ్రామ ప్రజలకు సుపరిచితుడు హోటల్ పేరునే తన ఇంటి పేరుగా మార్చి అనారోగ్యంతో బాధపడుతూ అకాల మరణం చెందగా ఖానాపురం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సర్పంచ్ దాసరి రమేష్, మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పు రాజు, మాజీ ఎంపిటిసి బోడపూలు నాయక్, నాయకులు అజహర్, తరాల శ్రీనివాస్, వడ్డే రాజశేఖర్, తోటకూరి కిషన్, డెంకల వెంకటేశ్వర్లు, గంగాపురం రాజు, మల్లం దుర్గయ్య, ఓర్సు రవి, తూనం నాగరాజు, మడత బిక్షపతి, చాగంటి వెంకటేశ్వర్లు, బోడ దేవా, కుందనపెల్లి సుధాకర్, మలికంటి వెంకన్న,తోటకూరికుమారస్వామి,కుందనపల్లివీరన్న,పాల్గొన్నా రు.

## ఈనెల 10 నుండి టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్షలు: డిఇఒ

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ (టిసిసి) పరీక్షలు ఈనెల 10 నుండి 13 వరకు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యా శాఖ అధికారి యం.రాజేందర్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి సామల రమేష్ సంయుక్తంగా తెలియజేశారు. హాల్ టికెట్లను www.bse.telangana.gov.in వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు అని, డ్రాయింగ్ విద్యార్థులు డ్రాయింగ్ సామగ్రిని వెంట తెచ్చుకోవాలని, టైలరింగ్ విద్యార్థులు కుట్టు మిషన్ తీసుకొని పరీక్షా కేంద్రంకు రావాలని పరీక్షా కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపాల్ పల్లి నందు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

## నేడు ఓటర్ల ముసాయిదాపై రాజకీయ పార్టీలతో సమావేశం

**ప్రజాపక్షం/భూపాలపల్లి:**నేడు మున్సిపాలిటీ ఓటర్ల ముసాయిదాపై రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ కే.ఉదయ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ తెలంగాణ రాష్ట్రం ఆదేశానుసారం పట్టణ స్థానిక సంస్థలకు జరుగు ఎన్నికలకు సంబంధించి వార్డుల వారిగా ఎలక్ట్రోల్ రోల్ ముసాయిదా ఎన్నికల ప్రచురణ విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ ముసాయిదాపై సోమవారం న ఉదయం 10:30 కు మున్సిపల్ కార్యాలయములో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కావున పట్టణంలోని రాజకీయ పార్టీల అధ్యక్షులు/కార్యదర్శులు తగు సమయానికి హాజరు కాగలరని కమిషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడుకి సన్మానం

**ప్రజాపక్షం/రేగొండ :**పద్మశాలి సంఘంలోని వివిధ విభాగాల నాయకుల ఆధ్వర్యంలో ఉపసర్పంచుల ఫోరం రేగొండ మండల అధ్యక్షుడు ఎంల్లడి నరేష్ ను ఆదివారం హన్మకొండ లోని ఫంక్షన్ హాల్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి మెమోంటోతో సత్కరించారు. నిరంతరం ప్రజా సేవలో ఉంటూ ప్రజా ప్రతినిధిగా మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. సన్మానించిన వారిలో మేయర్ గుండు సుధారాణి, మాజీ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు, మాజీ ఎమ్మెల్యే శ్రీ రాములు, అఖిల భారత పద్మశాలి సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండు రాజశేకర్, వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, డీమ్ బాయ్ టీవీసీఈవో వేముల సదానందం, వరంగల్ జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల ప్రెసిడెంట్ మెండు రవీందర్, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, డాక్టర్స్ అసోసియేషన్ కూరపాటి రమేష్ పాల్గొన్నారు.

## జిల్లా కమిటీలో అవకాశం కల్పించాలి

ప్రజాపక్షం/జనగామ టౌన్: ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న తనకు జిల్లా కమిటీలో అవకాశం కల్పించాలని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు అల్వాల రమేష్ డీసీసీ అద్యక్షులు లకావత్ ధన్వంతిని కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎన్ఎంఆర్ గార్డెన్లో ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జెడ్పీ చైర్‌పర్సన్, డీసీసీ అధ్యక్షులు లకావత్ ధన్వంతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా కమిటి పునర్ నిర్మాణ దరఖాస్తు స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, అబ్జర్వర్స్‌గా అన్వేష్‌రెడ్డి, లింగం యాదవ్ హాజరు కాగా రమేష్ డీసీసీ అధ్యక్షులు ధన్వంతిని తనకు జిల్లా కమిటీలో కార్యదర్శిగా నియమించాలని కోరడం జరిగింది.

# ఉమ్మడి జిల్లా స్థాయి పరీక్షలో శ్రీవిద్యా స్కూల్ ప్రభంజనం

### అబాకాస్ పరీక్షలో ఉమ్మడి జిల్లా టాపర్స్

### ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థులు




**ప్రజాపక్షం/పాపన్నపేట:** ఉమ్మడి జిల్లా స్థాయి అబాకస్ పరీక్ష లో పాపన్నపేట శ్రీ విద్య పాఠశాల విద్యార్థులు ఉత్తమ నైపుణ్యం ప్రదర్శించి ఐదు క్యాటగిరిలలో జిల్లాస్థాయిలో ఫస్ట్ ర్యాంక్ లు సాధించారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో విశ్వం ఎడ్యూ టెక్ ఆధ్వర్యంలో జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ లో ఆదివారం ఉమ్మడి జిల్లా స్థాయి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలో ఉమ్మడి జిల్లా నుంచి 42 స్కూల్స్ కు చెందిన 884 విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీ పరీక్షల్లో శ్రీ విద్య పాఠశాల పాపన్నపేటకు చెందిన హర్షిక్ రామ్, స్టార్ జూనియర్ స్థాయి పరీక్షల్లో మొదటి ర్యాంకు సాధించగా సెకండ్ ర్యాంక్ హేమాన్ సాధించారు. స్టార్ జూనియర్ లెవెల్ శ్రీ లో రోహిత్ మొదటి ర్యాంకు సాధించాడు. జూనియర్ లెవెల్ వన్ లో శ్రీజ మొదటి ర్యాంకు సాధించింది. జూనియర్ లెవల్ టు లో షిజా తనాయి మొదటి ర్యాంకు సాధించింది. సీనియర్ లెవెల్ టు వర్షిణి పాటిల్ తృతీయ ర్యాంక్ సాధించినట్లు ప్రిన్సిపాల్ రవీందర్ తెలిపారు. ఉమ్మడి జిల్లా స్థాయి లో అబాకస్ పరీక్షల్లో శ్రీ విద్యా స్కూల్ విద్యార్థులు మంచి నైపుణ్యం ప్రదర్శించి ఐదు కేటగిరిల్లో ర్యాంక్ లు సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు వెల్లడించారు. అబాకస్ లో మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ రవీందర్, కరస్పాండెంట్ నీరలాక్ష్మప్ప, సుమన్, ఉపాధ్యాయురాలు ప్రియాంక, దుర్గ, అనురాధ, స్రవంతి, వనజ, పల్లవిలు ఉపాధ్యాయ బృందం ను అభినందించారు.

# సిఎం మెప్పుకోసమే కెసిఆర్ ఫాంహౌస్ వద్ద కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన

### నిర్వాసితులకు రేవంత్ రెడ్డి

### ఇచ్చిన హామీ ఏమయింది..?

### ఎఫ్డీసి మాజీ చైర్మన్ వంటేరు

### ప్రతాప్ రెడ్డి ఆగ్రహం



**ప్రజాపక్షం/గజ్వేల్:** సీఎం రేవంత్ రెడ్డి మెప్పు కోసమే గజ్వేల్ కాంగ్రెస్ నేతలు కేసిఆర్ ఫాంహౌజ్ వద్ద ఆందోళనకు దిగారని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం గజ్వేల్ లోని కెసిఆర్ క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి డాక్టర్ మల్లేశం, మాజీ వైస్ చైర్మన్ జాకీయోద్దీన్, మాజీ ప్యాక్స్ చైర్మన్ వెంకట్ గౌడ్ లతో కలిసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యోగాల కోసమే ఇక్కడి కాంగ్రెస్ నేతలు తాపత్రయ పడుతుండగా, గజ్వేల్ అభివృద్ధికి కేసిఆర్ చేపట్టిన అభివృద్ధి పనులను ఇక్కడి ప్రజలు ఎప్పుడూ మర్చిపోరని చెప్పారు. అయితే అప్పటి పిసిసి అధ్యక్షులుగా రేవంత్ రెడ్డి మల్లన్నసాగర్, కొండ పోచమ్మ రిజర్వాయర్ ముంపు బాధితులను ఆదుకుంటానని హామీ ఇస్తూ ఏటిగడ్డ కిష్టాపూర్ లో చేసిన దీక్ష మర్చిపోయినట్లు ఎద్దేవా చేశారు. అంతేకాకుండా వర్గల్ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటు కోసం అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వాసితులకు ఎకరాకు రూ.10 లక్షల చొప్పున పరిహారం చెల్లించగా, రూ 60 లక్షల చొప్పున ఇస్తామని అప్పట్లో హామీ ఇచ్చిన మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తం కుమార్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహా మర్చిపోయినట్లు గుర్తు చేశారు. అయితే వారు గజ్వేల్ ఎప్పుడు వచ్చినా బాధితులతో కలిసి వారి పర్యటన అడ్డుకుంటామని హెచ్చరించారు. ప్రాజెక్టుల నిర్మాణంతో నష్టపోయిన నిర్వాసితులను సీఎం రేవంత్ రెడ్డి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వర్గల్ ప్రాంతంలో పరిశ్రమలకు భూములు కోల్పోయిన రైతులకు ఇచ్చిన హామీ మేరకు పరిహారం, ఇతర హామీలు అమలు చేయాలని కోరారు. త్వరలో భర్తీ చేయనున్న కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర పదవుల కోసమే గజ్వేల్ కాంగ్రెస్ నేతలు కెసిఆర్ లక్ష్యంగా విమర్శలు చేస్తున్నట్లు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ల అవుతున్నా గజ్వేల్ అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ఇక్కడి రూపురేఖలు మార్చిన కేసీఆర్ ను విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ నేతలకు లేదని, దమ్ముంటే గత ప్రభుత్వంలో మంజూరి చేసిన రూ180 కోట్ల నిధులు తిరిగి సాధించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా, నేతలు విరాసత్ అలీ, గోపాల్ రెడ్డి, కనకయ్య, బొగ్గుల చందు, మామిడి శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి, ప్రతాప రెడ్డి, బొగ్గుల సురేష్, నర్సింగ రావు, భూపాల్ రెడ్డి, గోలి సంతోష్, పాల రమేష్ గౌడ్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

### మనోహరాబాద్ ప్రాథమిక

### ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛభారత్

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మండల కేంద్రమైన మనోహరాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం పిహెచ్సి సిబ్బంది ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలను తొలగించి, చెత్తాచెదారాన్ని పూర్తిగా శుభ్రం చేసి మొక్కలని నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మనోహరాబాద్ గ్రామ సర్పంచ్ చీరల అనుష భాస్కర్ యాదవ్ లు హాజరై మొక్కలను నాటారు.

# కళ్ళకల్ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

### సర్పంచ్ నవ్య నాగరాజుగౌడ్

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** కళ్ళకల్ గ్రామంలో 400 శతాబ్దాల చరిత్ర గల స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ధనుర్మాస పూజా కార్యక్రమ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామ శివారులో ఉన్న స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన పూజా కార్యక్రమ వేడుకల్లో సర్పంచ్ నవ్య నాగరాజ్ గౌడ్, ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ లు కుటుంబ సమేతంగా స్వామివారికి పట్టు వస్త్రలు సమర్పించి పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరుగుతున్న పూజా కార్యక్రమానికి మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చిట్యుల మహిపాల్ రెడ్డి,కావేరి వెంకటరెడ్డిలు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.నూతన పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు జూపల్లి మల్లారెడ్డి, గ్రామ అధ్యక్షులు జున్నోజి రంగాచారి,ఉపాధ్యక్షులు అమరేందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దండు బాలరాజు, ఉపాధ్యక్షులు అజ్జమొద్దిన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎరుకల నరసింహ, నరసింహ చారి, దండు సత్యనారాయణ, నరేందర్ రెడ్డి, గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రియాంక, పార్టీలకు అతీతంగా నాయకులు, యువకులు, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కౌడిపల్లిలో ఆర్యవైశ్య సంఘం సమావేశం



**ప్రజాపక్షం/కౌడిపల్లి:** గ్రామ శివారులోని శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద ఉమ్మడి మండలాల ఆర్యవైశ్య సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం కౌడిపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కృష్ణ గౌడ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, ఆర్యవైశ్య సంఘానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఆర్యవైశ్యులు తమ వద్దకు డిమాండ్లు చాలా తక్కువగా తీసుకొస్తారని, అయితే ఏ పని అప్పగించినా వంద శాతం పూర్తి చేస్తారని హామీ ఇచ్చారు. ప్రతినెల నిర్వహించుకునే సమావేశాలకు పక్కా భవనం లేక ఆర్యవైశ్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించిన ఆయన, త్వరలోనే కమ్యూనిటీ భవన నిర్మాణానికి అవసరమైన స్థలం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే మార్కెట్ వద్ద సీసీ రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారు. నర్సింలు గుప్తా, బాలరాజు గుప్తా, రాములు గుప్తా, లింగం గుప్తా, శ్రీనివాస్ గుప్తా, శ్రీధర్ గుప్తా, శ్రీను గుప్తా, నాయకులు రాగుల భూమయ్య పటేల్, వెంకటేశ్వరరావు, అశోక్ నాయి, రమేష్, బచ్చలి నాగరాజు, సంజీవ్ పాల్గొన్నారు.

# నవీన ఫర్టిలైజర్స్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

### ప్రొప్రైటర్ నేతికుంట సత్యానారాయణ



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామంలోని ఎరువుల దుకాణం నవీన ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ వారి 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆదివారం నవీన ఫర్టిలైజర్స్ షాపు యాజమాని నేతికుంట సత్యనారాయణ స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో స్వామి వారి పాదాల వద్ద క్యాలెండర్ను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ నవ్య నాగరాజు గౌడ్, ఉపసర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో నూతన పాలకవర్గ సభ్యులతో కలిసి క్యాలెండర్ ను ఆవిష్కరించారు.మండలంలోని ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ కొత్త ఆంగ్ల సంవత్సరంలో రైతులకు పంటలు బాగా పండి సుఖ సంతోషాలతో ఉండాలని ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవనం సాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రియాంక, పాలకవర్గ సభ్యులు సాయం బాబు,కొమ్ము సురేష్, గుజ్జుల స్వామి,ఆరిఫ్ ఖాన్,రాజశేఖర్ రెడ్డి,వీరబోయిన మమత ముదిరాజ్,నేతికుంట నవీన, ఏషం మనిషా, నాయకులు ఎరుకల నరసింహ, రమేష్, చంద్రయ్య, మల్లేష్ యాదవ్, శ్రీశైలం, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా రథ మహోత్సవం



**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో గత నాలుగు రోజుల నుంచి జరుగుతున్న శ్రీ కేతకి భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవాలు ఆదివారం ఘనంగం ముగిశాయి. చివరి రోజు గ్రామంలో రథ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త వాల్దాస్ మల్లేష్ గౌడ్ , గ్రామస్తులు పాల్గొన్నారు.

# రేగోడ్‌ను సంగారెడ్డి జిల్లాలో కలపాలి యువజన సంఘాలు సమావేశం

**ప్రజాపక్షం/రేగోడ్ :** రేగోడ్ మండలన్ని సంగారెడ్డి జిల్లాలో కలపాలని ఆదివారం యువజన సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ పార్టీలకు అత్యధిక అందరు కలిసికట్టుగా ఉండి రేగోడ్ మండలన్ని సంగాడ్డి జిల్లాలో కలిపేంతవరకు కలిసికట్టుగా పోరాడాలని యువజన సంఘం నాయకులు అన్నారు మండల నాయకులు అయా నూతనంగా ఎని పంచాయతీ సర్పంచులు యువకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బూత్ కమిటీ అధ్యక్షులుగా ఎర్ర శేఖర్

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** గౌతోజీగూడ గ్రామంలో 304 బూత్ కమిటీ అధ్యక్షులుగా ఎర్ర శేఖరును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బిజెపి మాజీ మండల అధ్యక్షులు కమ్మరి నరేంద్ర చారి తెలిపారు. భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఆదేశాల మేరకు ఆదివారం బిజెపి మాజీ మండల అధ్యక్షులు కమ్మరి నరేంద్ర చారి, జిల్లా నాయకులు జక్కిడి నరేందర్ రెడ్డి లు మనోహరాబాద్ మండలంలోని గౌతోజిగూడ గ్రామంలో 304 బూత్ నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా స్థానిక బిజెపి నాయకులతో ముఖ్య సమావేశం నిర్వహించి బూత్ అధ్యక్షులుగా ఎర్ర శేఖర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి అనునిత్యం ప్రజల సమస్యలపై పోరాడుతూ,పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తూరి మల్లేష్, సత్యం, నాగరాజు, అనిల్ కుమార్, స్వామి, చుక్క సత్యం, సురేష్, యెర్ర సురేష్, సాత్విక్, భరత్, రాజు, కళ్యాణ్, మసుల నాగరాజు, కృష్ణ, జశ్వంత్, వంశీ, భానుప్రసాద్, ప్రేమ్ కుమార్, రాజు, విష్ణు పాల్గొన్నారు.

## ఉరి వేసుకోని యువకుడు మృతి

**ప్రజాపక్షం/బెజ్జంకి:** ప్రేమ అంటూ తిరుగుతూ మనస్థాపానికి గురై యువకుడు ఉరి వేసుకోని మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని దేవక్కపల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది.కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల మేరకు సోరుపాక అమర్ (21) చదువు మధ్యలో వదిలేసి ఉద్యోగం లేకుండా ప్రేమ అంటూ తిరుగుతూ మానసికంగా భాధపడుతూ ఉండేవాడు.ఈ నెల 3న సాయంత్రం ఇంట్లో ఒ ంటరిగా ఉన్న సమయంలో గదిలోని ఫ్యా న్‌కు ఉరి వేసుకోని ఆత్మహత్యయత్నం చే యగా గమనించిన కుటుంబ సభ్యులు వెం టనే 108 ఆంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి సోదరుడు సోరుపాక లక్ష్మీ కుమా ర్ ఇచ్చిన పిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.సౌజన్య తెలిపారు.

## వసతి గృహాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్



**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండలంలోని గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహంలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాతోతు హుస్సేన్ నాయక్, జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వసతి గృహంలో ఉన్న విద్యార్థుల వసతి సదుపాయాలు, భోజన ఏర్పాట్లు, విద్యావాతావరణం, ఆరోగ్య సదుపాయాలు, భద్రత, పారిశుద్ధ్య పరిస్థితులు, తదితర అంశాలను సమగ్రంగా వారు పరిశీలించారు.జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల సంక్షేమానికి ప్ర భుత్వం తీసుకుంటున్న చర్యలను మరింత బలోపేతం చేయాలని, వసతి గృహాలలో మౌళిక వసతులు విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేలా చర్యలు చేపట్టాలని సూచించారు. స్టేషన్‌ఘనపూర్ ఆర్డీవో, ఏసీపీ, డీటీడీవో, డీఎస్సీడీవో, తహశిల్దార్, ఎంపీడీవో, లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## తాగునీటి కోసం పైన్‌లైన్ పనులు ప్రారంభించిన సర్పంచ్ సుధాకర్

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామ పంచాయితి పరిధిలో గత నెలలో జరిగిన గ్రామ పంచాయితి ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం ఊరగుట్ట కింద త్రాగునీరు కోసం పైప్‌లైన్ పనులు ఆదివారం సర్పంచ్ సుధాకర్ ప్రారంభించడం జరిగింది.ఈ గ్రామ పంచాయితి సిబ్బంది పరుశరాములు, ఖాత సందీప్, విజయలక్ష్మి, వార్డు మెంబర్ పరుశరాములు పాల్గొన్నారు.



# అధికారుల నిర్లక్ష్యమే హర్షిత మృతికి కారణం

### సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్



**ప్రజాపక్షం/బెజ్జంకి:** అధికారుల నిర్లక్ష్య దోరణి వల్లే విద్యార్థిని హర్షిత మృతి చెందిందని సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ ఆరోపించారు.మండల పరిధిలోని కల్లెపల్లి గ్రామానికి చెందిన గుర్రం హర్షిత (11) సిద్దిపేట జిల్లాలోని మిట్టపల్లి కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో 7వ తరగతి చదువుతున్న హర్షిత గత రెండు రోజుల క్రితం మరణించగా ఆదివారం సిపిఎం బృందం భాధిత కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం వారు మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం వల్లే హర్షిత మృతి చెందడం జరిగిందని తక్షనమే సంబంధిత ఉన్నతాధికారులు సమగ్ర విచారన చేపట్టి అధికారులపై చర్యలు తీసుకోని భాధిత కుటుంబానికి 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని సిపిఎం పక్షాన డిమాండ్ చేశారు.వీరి వెంట సిపిఎం మండల కమిటీ సభ్యులు సంగ ఎల్లయ్య,ఎస్‌ఎఫ్ఐ మండల కార్యదర్శి బొమ్మిడి సాయి కృష్ణ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి



**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల పరిధిలోని కల్లెపల్లి గ్రామానికి చెందిన గుర్రం వర్షిత (11) సిద్దిపేట జిల్లా మిట్టపల్లి కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో ఇటీవల మృతి చెందగా ఆదివారం మాజీ ఎంఎల్‌ఏ రసమయి బాలకిషన్ భాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.వీరి వెంట బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి,సర్పంచ్ మోహన్,శ్రీనివాస్ గుప్తా,తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి స్నేహితులు ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** ధూల్మిట్ట గ్రామంలో ఇటీవల మృతి చెందిన సుందరగిరి రామ్‌మోహన్ (42) కుటుంబానికి, తోటి ఎస్ఎస్‌సి 1999 బ్యాచ్ మిత్రులు ఆదివారం కలసి 50,000 వేల రూపాయలను ఆర్థిక సాయం, 25 కేజీల బియ్యంను అందించారు. 50వేల రూపాయలను మృతుడు పిల్లల పేరుపై పోస్ట్ ఆఫీస్‌లో డిపాజిట్ చేసి మృతుడు భార్యకు పత్రాలను అందజేశారు. మృతుని కుటుంబాన్నికి ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో బావండ్లపల్లి కృష్ణ, మన్నె రాజేందర్, కోల పర్శరాములు, సుందరగిరి యాదగిరి,దుబ్బుడు మహేందర్ తదితరులు పాల్గోంన్నారు.

# కెసిఆర్ ఎర్రవల్లి ఫామ్ హౌస్ ముట్టడి

### ప్రజా సమస్యలు పట్టని కెసిఆర్

### కెసిఆర్ రాజీనామా చేయాలని డిమాండ్



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** ప్రజా సమస్యలు పట్టని గజ్వేల్ ఎంఎల్ఏ కెసిఆర్ తమ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ జేస్తూ గజ్వేల్ మాజీ ఎంఎల్ఏ తూంకుంట నర్సారెడ్డి, డిసిసి అధ్యక్షులు అంక్షారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు కెసిఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌ను ముట్టడించారు. ఆదివారం భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఫ్లకార్డులు చేత బట్టి కెసిఆర్ ఫామ్‌హౌస్ మేన్ గెటు ముందు ఎర్ర కార్పెట్ లో పూలు చల్లి వినూత్న పద్ధతిలో నిరసన వ్యక్తం చేశారు. కెసిఆర్ అంసెబ్లీకి వెళ్లి నియోజకవర్గ సమస్యలపై మాట్లాడాలని, లేదంటే తమ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ జేశారు. ఒక్క రోజు మాత్రమే అసెంబ్లీకి హాజరై మల్లన్న సాగర్ ముంపు గ్రామాల సమస్యలతో పాటు గజ్వేల్ నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలపై ప్రస్తావించకుండా ఫామ్‌హౌస్‌కు రావడం పట్ల ఆగ్రహాం వ్యక్తం చేశారు. కెసిఆర్‌కు వ్యతిరేకంగా కార్యకర్తలు పెద్దపెట్టున నినాదాలు చేయడంతో ఫామ్‌హౌస్ వద్ద ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది.

## లాడ్జీలలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే చర్యలు

### ఎస్ఐ హెచ్చరిక



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** కొండపోచమ్మ ఆలయం వద్ద కొనసాగుతున్న లాడ్జీలలో అసాంఘీక కార్యకమ్రాలు నిర్వహిస్తే నిర్వహకులపై కటిన చర్యలు తప్పవని జగదేవ్‌పూర్ ఎస్ఐ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కొండపోచమ్మ ఆలయం వద్ద కొనసాగుతున్న ప్రయివేటు లాడ్జీల నిర్వహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతున్న ఈ నెల 14 నుండి ప్రారంభం కానున్న అమ్మవారి జాతర సందర్భంగా లాడ్జీలలో అద్దేకు దిగే వ్యక్తుల పూర్తి వివరాలను తీసుకోని అద్దేకివ్వాలని సూచించారు. వారి ఆధార్‌కార్డులను తీసుకోని రిజిస్టర్‌లో వారి వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. జాతర ముసుగులో చట్ట వ్యతిరేక సంఘటనలకు పాల్పడిన వారితో పాటు లాడ్జీల యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## హత్నూర సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/ హత్నూర :** హత్నూర మండల కేంద్రం సర్పంచ్ నల్లోల్ల ఎల్లయ్య ,ఉపసర్పంచ్ చెక్క మానస, రవీందర్ గౌడ్ తో పాటు వార్డు సభ్యులను కళాకారుల సంఘం అద్యక్షుడు పరమేశుల కృష్ణ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నల్లోల్ల ఎల్లయ్య మాట్లాడుతూ కళకారులు సంఘం అద్యక్షుడు పరమేశుల కృష్ణ ఆద్వర్యంలో తనను తనతో పాటు పంచాయతీ పాలక వర్గాన్ని సన్మానించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. హత్నూర గ్రామ ప్రజలు తమ మీద నమ్మకంతో తనను సర్పంచ్‌గా గెలిపించినందుకు గ్రామ ప్రజలకు ,విద్యావంతులకు ,ఉద్యోగులకు ,యువకులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతూ గ్రామాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. గ్రామానికి అవసరమైన నిదులు తీసుకొచ్చి గ్రామాన్ని అన్ని విదాల అభివృద్ధి చేస్తానన్నారు. స్థానిక ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి సహకారంతో గ్రామాభివృద్ధి కి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కె. మల్లేశం ,కె. శ్రీనివాస్, ఎస్, రామదాసు, కె. మాణయ్య, దుర్గయ్య, బి. స్వామి పి.కృష్ణ కళాకారుల సంఘం అద్యక్షుడు బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు శివ శంకర్ రావు పండుగరవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్లకు కంటి పరీక్షలు

### పలు డిపోలలో 393 మంది డ్రైవర్లకు పరీక్షలు



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా ఆదివారం జిల్లా రవాణా శాఖ ,వైద్య ఆరోగ్యశాఖల ఆద్వర్యంలో జిల్లాలోని పలు ఆర్టీసీ బస్ డిపోలలో డ్రైవర్లకు కంటి పరీక్ష శిభిరాలు నిర్వహించారు. సంగారెడ్డి, జహిరాబాద్ ,నారాయణఖేడ్ ,బిహెచ్ ఎల్, ఆర్టీసీ బస్ డిపోలలో ఏర్పాటు చేసిన ఈ కంటి పరీక్ష శిబిరాలలో మొత్తం 393 మంది డ్రైవర్లు కంటి పరీక్షలు చేయించుకున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదికారి డాక్టర్ వసంతరావు తెలిపారు. సంగారెడ్డి డిపోలో 111 మంది డ్రైవర్లు,జహీరాబాద్ డిపోలో 123 మంది,నారాయణఖేడ్ డిపోలో 93 మంది బిహెచ్ ఎల్ డిపోలో 66 మంది ఆర్టీసీ డ్రైవర్లకు రవాణా శాఖ అదికారులు ,ఆయా ఆర్టీసీ డిపో మేనేజర్ల పూర్తి పర్యవేక్షణలో వైద్య బృందం డ్రైవర్లకు సమగ్రంగా కంటి పరీక్షలు నిర్వహించిందని తెలిపారు. డ్రైవర్ల ఆరోగ్యం మెరుగుపరచడం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు ఇది దోహదపడుతుందని జిల్లా రవాణా అదికారి అరుణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అదికారి అరుణ ,ఆర్టీసీ ఆర్ఎం, ,ఆయా డిపో మేనేజర్లు ,వైద్యులు ,నర్సులు,ఆర్‌టీఏ సిబ్బంది చందన్ స్రవంతి నరేందర్, గౌతమ్ రాజ్, వెంకటేష్, గౌతమ్, శిరిష్ , తదితరులు పాల్గొన్నారు.

## దాచారంలో ఉచిత వైద్య శిభిరం

**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల పరిధిలోని దాచారం గ్రామంలో కరీంనగర్ పట్టణానికి చెందిన సితార ప్రైవేట్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైధ్య శిభిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ బైర మానస రాజేందర్ హజరై శిభిరాన్ని ప్రారంభించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి వైద్య సేవలు అందించేందుకు వచ్చిన సితార ఆసుపత్రి సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం వైద్యులు గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దీటి బాల్‌నర్సు,ఆర్గనైజర్ గాదగోని శ్రీకాంత్,వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డు ఉద్యోగుల బకాయిలు కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే చెల్లించాలి

## శాసనమండలి విప్,ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** తెలంగాణ ఉద్యమంలో, రాష్ట్ర నిర్మాణంలో వెన్నెముఖగా నిలిచిన ప్రభుత్వ ఉద్యోగులను, పదవి విరమణ అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం పాతాళానికి నెట్టెస్తోందని శాసనమండలి విప్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం విడుదల చేసినప్రకటనలో రిటైర్డు ఉద్యోగుల పెన్షనరీ బకాయిలు, చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యంపై తీవ్ర నిరసనవ్యక్తం చేశారు. ఒక ఉద్యోగి తన 35, 40 ఏండ్ల జీవితాన్ని సమాజానికి అంకితం చేసి,రిటైర్‌మెంట్ రోజున ప్రశాంతంగా ఇంటికి వెళ్లాల్సింది పోయి అప్పుల వాళ్లకు భయపడి అర్ధరాత్రి ఇంటి వదలి పోయి దుస్తితిని ఈ ప్రభుత్వం కల్పించిందన్నారు.ఇది ప్రజాపాలన కాదని. పేదల కన్నీళ్లు తుడవలేని కర్కోటక పాలన అని విమర్శించారు. పెన్షనరీ బకాయిలు అందక, ఆర్థిక ఇబ్బందులు,మానసిక వేదనతో రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 36 మంది పెన్షనర్లు మరణించటం అత్యంత దారుణం అని సహజ మరణాలు కావని, ఇది ప్రభుత్వం చేస్తున్న చట్టబద్ధమైన హత్యలన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి గ్రామానికి చెందిన కుడుమల కొండయ్య అనే పెన్షనర్ వైద్యం అందక, తన బకాయిలు ఇస్తే బతుకుతామని మీడియా సాక్షిగా వేడుకున్న ప్రభుత్వం కనికరించక పోవటంతో ఆయన ప్రాణాలు విడిచారన్నారు. ఈఘటన రేవంత్ సర్కార్‌కు మాయని మచ్చని అని పేర్కొన్నారు. పోలీసు అధికారిగా పనిచేసిన బాలకిషన్ తన బిడ్డ పెళ్లికి రావాల్సిన డబ్బులు అందక, కూతురు ఆత్మహత్యకు గురైతే ఆబాధతో గుండెనొప్పితో మరణించటం గుండెలను పిండిస్తుందన్నార. అప్పుల బాధ భరించలేక నల్గొండ సత్యనారాయణ వంటి ఉద్యోగులు ఇల్లు వదిలి పారిపోతుంటే ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందన్నారు. జిపిఎఫ్,టిఎస్‌జిఎల్ఐ,జిఐఎస్ వంటివి ప్రభుత్వం ఇచ్చేవి దానాలు కావని,ఉద్యోగి తన వేతనం నుండి దాచుకున్న సోమ్ము ఈ కుబేర్‌లో బందీ చేయటం దారుణమన్నారు. 14వేల పింఛనర్లతో ప్రభుత్వం చెలగాటమాడుతుందన్నారు. కుహాన మేధావులు తప్పుడు లెక్కలను పక్కన పెట్టి రిటైర్డు 14వేల ఉద్యోగుల బకాయిలను, జిపిఎఫ్,జిఐఎస్, లీవుఇన్ క్యాష్‌మెంట్, గ్రాట్యూటీ తక్షణమే ఏకమొత్తంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. పింఛనర్లు తమ పింఛన్ నుండి తిరిగి చెల్లించే కమ్యూటేషన్ మొత్తాన్ని వెంటనే మంజూరు చేయాలన్నారు. ఎన్నికల హామీమేరకు నగదు రహిత వైద్యం కోసం హెల్త్‌కార్డులు జారీచేసి కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స అందేలా చూడాలన్నారు.



మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా, 36 మంది ఉద్యోగుల కుటుంబాలకు ప్రభుత్వం బహిరంగ క్షమాపణ చెప్పి భారీ పరిహారం ప్రకటించాలన్నారు. సిపిఎస్ రద్దు చేసి పిఆర్ఎస్ అమలు చేసి పెండింగ్‌లో ఉన్న డిఎలను మంజూరు చేసి, కొత్త పిఆర్‌సి తక్షణమే అమలు చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు,పెన్షనర్లు అంటే కేవలం ఓటు బ్యాంకు కాదని, వారు రాష్ట్ర నిర్మాతలు వారి ఉసురు తగిలితే ఏ సామ్రాజ్యమైన కూలిపోక తప్పదన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే పెన్షనర్ల పక్షాన బిఆర్ఎస్ పెద్దఎత్తున ఉద్యమిస్తుందని దేశపతి శ్రీనివాస్ హెచ్చరించారు.

# గ్రామంలోని సమస్యలను పరిష్కరించి మంచి పాలకులుగా గుర్తింపు పొందాలి

## సర్పంచ్‌లు కులమతాలకు అతీతంగా సేవలు అందించాలి

## రాష్ట్ర ఎస్సీఎస్టీకమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్యి

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా పాలితులైన ఎస్సీ,ఎస్టీలు పాలకులుగా మారినందున గ్రామాలను ఆదర్శంగా మార్చాలని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో ఆదివారం ఎంపిడిఓ కార్యాలయంలో సిద్దిపేట జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించటంలో ప్రధాన పాత్ర పోషించాలన్నారు. పదవి పొందిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా నిధులు సేకరించి గ్రామంలోని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. అరకొర నిధులున్న ప్రస్తుత




తరుణంలో ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషిచేస్తూ నిరంతరం పాలకులుగా గుర్తింపు పొందాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించి వారి మన్ననలు పొందాలన్నారు. గ్రామంలో గెలిచిన సర్పంచ్, వార్డు సభ్యులకు పార్టీలకు అతీతంగా సేవలు అందించాలన్నారు.గ్రామంలో ఐక్యతకు కృషిచేసి ఉత్తమ సర్పంచ్ లు అవార్డులు పొందాలన్నారు. కులమతాలకు అతీతంగా సేవలు అందించాలని కోరారు. గ్రా మంలో పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని సూచించారు. ఈకార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్, ప్రతినిధులు మెట్ల శంకర్, ఎగోండ స్వామి, బీమ్‌శేఖర్, పోతరాజు శంకర్, తిరుపతి,ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు దేవి రవీందర్ ,సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్, బ్యాగరి వేణు, సుల్తానా, పుట్టరాజు, రాంచంద్రం పాల్గొన్నారు.

## సాల్వాపూర్‌లో నీటి సమస్య తీర్చిన సర్పంచ్ శ్రీధర్‌గౌడ్

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని సాల్వాపూర్ గ్రామ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ అభివృద్ధి పనులలో తనదైన ముద్ర వేస్తున్నారు సాల్వాపూర్ గ్రామ సర్పంచ్ మిద్దెల శ్రీధర్‌గౌడ్. ఆదివారం సాల్వాపూర్ గ్రామంలోని 7వ వార్డులో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించేందుకు ఆయన తన సొంత ఖర్చులతో బోరు బావిని తవ్వించారు. గ్రామ నాయకులు కిష్టయ్య, రాజు, భాను, పోచయ్య, శ్రీకాంత్, కుమార్, పరమేష్, సిద్దులు, నాగరాజు, అనిల్, నరేష్, కిష్టయ్య, లింగం, బాలయ్య, పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మానవత్వమే మిన్న అని నిరూపిస్తూ అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న ఒక పేద కుటుంబానికి చిన్న రామన్న చర్ల మాజీ సర్పంచ్ పిన్నిటి కావ్యశ్రీ బాపురెడ్డి అండగా నిలిచారు. మండలంలోని గోపాల్‌నగర్ గ్రామానికి చెందిన బర్రీ క్రాంతి అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న చిన్నరామన్‌చర్ల మాజీ సర్పంచ్ కావ్యశ్రీ బాపురెడ్డి క్రాంతి వైద్య ఖర్చుల నిమిత్తం తమ వంతు సహాయంగా రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లోనె సోమాజీ తల్లి లోనె రాంబాయి ఇటీవల మృతిచెందగా స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదివారం కంచనపల్లి గ్రామానికి చేరుకుని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తరువాత ఆమె కుటుంబ సభ్యులను పరామర్శిచి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన జీడికంటి రాజ్‌కుమార్ తల్లి చంద్రమ్మ ఇటీవల మృతిచెందగా ఎమ్మెల్యే గ్రామానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సంతాపాన్ని తెలిపారు. తదనంతరం అశ్వరావుపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ దాసరి



అనిత భర్త బుగ్గయ్య ఇటీవల మృతిచెందగా కడియం శ్రీహరి వెళ్లి బుగ్గయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, నాయకులు రాంమూర్తి, నరేందర్, మండల అధ్యక్షుడు రవిగౌడ్, మండల నాయకులు ఇబ్రహీం పాషా, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాల చిత్రికరణలో డిడి యాదగిరి చానల్ బృందం

**కేసముద్రం/ప్రజాపక్షం:** దూరదర్శన్ యాదగిరి చానల్ లో ప్రసారం అవుతున్న మస్త్ మజా కార్యక్రమంలో భాగంగా సంక్రాంతి సంబరాల చిత్రికరణను రెండు రోజులుగా కేసముద్రం మున్సిపల్ పరిధిలోని కేసముద్రం విలేజ్ పరిసరాలలో చేపట్టారు. నృత్యాలను చిత్రికరించారు. పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాలలో మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. 71 ఎపిసోడ్‌లు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న మస్త్ మజా తెలంగాణ లోని అన్ని ప్రాంతాల మహిళల అభిమానాన్ని చూరగొన్నదని ప్రోగ్రాం నిర్మాత ముందుర్కార్ గీత తెలిపారు. ప్రొడక్షన్ అసిస్టెంట్స్ జి.శ్రీనివాస్, కుమారి, ఆడియో బి.కృష్ణమూర్తి, కె.మునిరాజ్, కెమెరా బి. రవీంద్ర, ఎ.కుమారస్వామి, ఎండి అహమ్మద్, యాదయ్య, ఎస్.రాజేంద్రప్రసాద్, యాంకర్ శైలేష్, తదితర దూరదర్శన్ సిబ్బంది పాల్గొన్నారు. రెండు రోజుల చిత్రికరణకు సహకరించి, ఆదరించిన కేసముద్రం విలేజ్ మున్నూరు కాపులకు దూరదర్శన్ బృందం కృతజ్ఞతలు తెలిపారు.




## ఆర్థిక సహాయం అందించిన సుధాకర్‌రెడ్డి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని శాతాపురం గ్రామానికి చెందిన వీరెల్లి (డంగు) రామయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఐలేని సుధాకర్‌రెడ్డి మృతుని కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలిపి రూ.3వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అద్యక్షులు తోడేటి ఎల్లయ్య, కార్యదర్శి పోశయ్య, సీనియర్ నాయకులు సోమనర్సయ్య, నర్సిరెడ్డి, యాదగిరి, వార్డు సభ్యులు రేణుక అనిల్ యాదవ్, నాయకులు కృష్ణమూర్తి, మల్లయ్య, కిష్టయ్య, లక్ష్మయ్య, శ్రీశైలం, బీరప్ప, వీరయ్య, యూత్ నాయకులు శ్రీను, వెంకన్న, రవివర్మ, కృష్ణ, ఉపేందర్, మహేష్, జి మహేష్, నవీన్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## భక్తి భావంతోనే ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది

**ప్రజాపక్షం/పాలకుర్తి:** దేవరుప్పుల మండలంలోని పెద్దతండా గ్రామ పంచాయితి పరిధిలోని శాతాపురం గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ, దుర్గమ్మ తల్లుల గుడి నిర్మాణానికి శాతాపురం గ్రామానికి చెందిన ఐలేని లక్ష్మయ్య, నర్సమ్మ దంపతులు కుమారుడు, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు సుధాకర్‌రెడ్డి రూ.25వేల విరాళాలు అందజేశారు. గుడి నిర్మాణానికి సహకరించిన సుధాకర్‌రెడ్డికి, వార్డు సభ్యులు, తండా పెద్దలు, ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పేద ప్రజలకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని సూరారం గ్రామంలో లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర వస్తువులు, దుప్పట్లను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు మామిడాల పూర్ణచందర్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ ముమ్మరం చేస్తామన్నారు. పేద ప్రజల కోసం లయన్స్‌క్లబ్ చేస్తున్న సేవలు మరువలేనివన్నారు. ఎంజేఎఫ్ మధుసూధన్, ట్రెజరర్ కోతి అశోక్, స్టేషన్‌ఘనపూర్ క్లబ్ నిర్వాహకులు, లయన్స్‌క్లబ్ కార్యదర్శి యుగందర్, కోశాధికారి బాలరాజు, ఉప కార్యదర్శి రమేష్, లయన్స్‌క్లబ్ బోర్డ్ మెంబర్స్ బోనగిరి శ్రవణ్‌కుమార్, రాజు, శివప్రసాద్, శ్రీకాంత్, గురు రాజ్, వెంకటేశ్వర్లు, నరేష్, శ్రీకాంత్, సోమేశ్వర్, అంజాద్, శ్రీనివాస్,పాల్గొన్నారు.

## విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** విధులలో విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జనగామ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సీహెచ్ సంపత్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్టేషన్‌ఘనపూర్ డివిజన్ పరిధిలోని కొడకండ్ల మండలంలోని 33/11 కేవీ మెండ్రాయి విద్యుత్ ఉప కేంద్రంలో ఆయన ఆకస్మిక తనిఖీని నిర్వహించారు. విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఎల్సీ యాప్‌ను ఉపయోగించుకుని లైన్ క్లియర్లు తెలుసుకోవాలన్నారు.కొడకండ్ల ఆపరేషన్ ఏఈ రాకేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతిరాలి కుటుంబాన్ని పరామర్శించిన రమేష్ నాయక్

**ప్రజాపక్షం/గూడూరు;**మహబూబాబాద్ జిల్లా గూడూరు మడలకేంద్రానికి చెందిన జక్కోజ్ హైమావతి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిగా విషయం తెలుసుకున్న గూడూరు మాజీ సర్పంచ్ నూనవత్ రమేష్ నాయక్ ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు వారి కుటుంబానికి అన్ని దాధాల అండగా ఉంటామని లెలిపారు.ఈకార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు హెచ్ శివ దోమ సతీష్ జయ తదితరులు పాల్గోన్నారు.

## కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో ప్రతిభ చూపిన ఆశ్రమ కళాశాల విద్యార్థులు

**కేసముద్రం/ప్రజాపక్షం:** ఖమ్మం పట్టణ కేంద్రంలోని న్యూవిజన్ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన పల్లా జాన్ రాములు మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ కరాటే చాంపియన్‌షిప్‌లో పాల్గొన్న కేసముద్రం మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన ఆశ్రమ గురుకుల కళాశాల విద్యార్థినిలు అనేక పతకాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.హర్షిత ఒక ప్రకటనలో తెలిపారు. కరాటే పోటీలలో భాగంగా నిర్వహించిన అనేక విభాగాలలో అత్యంత ప్రతిభ చూపి 13 బంగారు, 13 వెండి, 11 రజత పతకాలు సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థినిలను, వారిని తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయురాలు విజయ నిర్మలను ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# రహదారి నిబంధనలు పాటించాలి ప్రమాదాలను నివారించాలి





**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్:**ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా రహదారి నిబంధనలు పాటించాలని ఏఎంవీఐ ఆసిఫ్ సూచించారు .ఆదివారం స్థానిక బస్టాండ్ ఆవరణలో ఆటో డ్రైవర్లతో ఏర్పాటు చేసిన రహదారి భద్రత అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కానిస్టేబుల్ తేజారావు,లిఖిత్ కుమార్ లతో కలిసి డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని,అతివేగం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. వాహనం నడిపే సమయంలో సెల్ ఫోన్ మాట్లాడటం, మద్యం సేవించి వాహనం నడపడం వంటివి చట్టరీత్యా నేరమని, ఇవి ప్రాణాపాయానికి కారణమవుతాయని వివరించారు. ప్రతి డ్రైవర్ విధిగా డ్రైవింగ్ లైసెన్స్,ఫిట్‌నెస్ సర్టిఫికేట్,ఇన్సూరెన్స్ వంటి పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.రహదారి నిబంధనలు పాటించడం వల్ల కేవలం డ్రైవర్లకే కాకుండా ప్రయాణికులకు కూడా రక్షణ ఉంటుందని వారు పేర్కొన్నారు.ట్రాఫిక్ పోలీసుల సూచనలను గౌరవించి,ప్రమాద రహిత సమాజం కోసం సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బస్టాండ్ పరిసర ప్రాంతాల ఆటో డ్రైవర్లు, సంఘం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**సెయింట్ థామస్ స్కూల్‌లో ఘనంగా రహదారి భద్రత కార్యక్రమం.. నిర్మల్ టౌన్..**

విద్యార్థులకు చిన్నతనం నుండే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో సెయింట్ థామస్ పాఠశాలలో రహదారి భద్రత కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ..రోడ్డుపై నడిచేటప్పుడు,వాహనాల్లో ప్రయాణించేటప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు.హెల్మెట్ ధరించడం,సీటు బెల్టు పెట్టుకోవడం,ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం ద్వారా ప్రాణాప్రాయం నుండి తప్పించుకోవచ్చని తెలిపారు.విద్యార్థులు తమ తల్లిదండ్రులకు కూడా ఈ నియమాలను వివరించి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల్లో మౌనికకు ప్రథమ బహుమతి



**ప్రజాపక్షం/జన్నారం:**జన్నారం మండలం కామన్ పెల్లి గ్రామంలోని ఒకటో వార్డులో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. వార్డు సభ్యులు తిరుమల ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేశారు. పోటీల్లో కోడిజుట్టు మౌనిక ప్రథమ బహుమతి సాధించగా, కోరుట్ల జ్యోతి ద్వితీయ, ఒడిపెల్లి నికిత తృతీయ బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తిరుమల తిరుపతి, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## కోలూర్ గ్రామంలో ఘనంగా అన్నదానం



**ప్రజాపక్షం/తానూర్:**మండలంలోని కోలూర్, గ్రామంలో వెలసిన శ్రీ మహాలక్ష్మి జాతర ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. బీజేపీ నాయకుడు డి.నగేష్ సోదరి సోని,బావ లోలవ్‌వాడ్ మహేష్(బైంసా) ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి తానూర్ ఎస్సై షేక్ జుబేర్, స్థానిక సర్పంచ్ బోడ్కే మాధవరావు,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్బంగా ముఖ్య అతిథులను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సాన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు చంద్రకళ శ్రీనివాస్ రెడ్డి, ఎం.శంకర్, మాధవరావుపటేల్, తులసీరాం,నాయకులు భూమరెడ్డి,సురేష్ పటేల్, జ్ఞానేశ్వర్, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

## పిఆర్‌టియు భవన్‌లో లూయిస్ బ్రేయిలి జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/బైంసా:**అందులకు చదువు నేర్పిన గురువు లూయిస్ జయంతి వేడుకలు వికలాంగుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వికలాంగుల సంఘం నాయకులు జ్యోతి ప్రజ్వలన చేసి చిత్ర పటానికి పూల మాలలు వేసి జయంతి వేడుకలు చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జనసేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకేట మహేష్ బాబు హాజరై మాట్లాడారు.అందులకు చదువు రావాలనే ఉద్దేశం తో ఓక ప్రత్యేక లిపి ని తయారు చేసిన గొప్ప వ్యక్తి లూయిస్ అని పొగిడారు.దాని వల్లే నేడు అందులు చదువు కొని అనేక రంగాల్లో ముందుకు కొనసాగుతున్నారు.అదే విధంగా దివ్యాంగ ఫౌండేషన్,దివ్యాంగ సంక్షేమ సహాయ సంఘం ఆధ్వర్యంలో బైంసా మండల్ సర్పంచ్ లకు ఆత్మీయ సన్మానం చేసారు.గ్రామ సర్పంచ్ లు వికలాంగుల కు అన్ని సంక్షేమ పతాకాల్లో అర్హులు గా గుర్తించాలని,సదరం సర్టిఫికెట్ ల కోసం కృషి చేసి ఆదుకోవాలని సంఘం నాయకులు పంచాగుడి మహేష్,బురుగుల రాజు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు సంఘం అధ్యక్షుడు గంగా మోహన్,వెంకటేష్ సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు పండిత్ పటేల్,శ్రీనివాస్,బీజేపీ బైంసా రూరల్ అధ్యక్షుడు దేగాం సర్పంచ్ సుష్మరెడ్డి,సౌన సర్పంచ్,రాంటేక్ ఉప సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మహాలక్ష్మి జాతర,ఆకట్టుకున్న కుస్తీ పోటీలు



**ప్రజాపక్షం/తానూర్:**మండలంలోని కోలుర్,గ్రామంలో గత రెండు రోజులుగా కొనసాగుతున్న మహాలక్ష్మి ఆలయ జాతర ఉత్సవాలు ఆదివారంతో ముగసింది. శనివారం రాత్రి కనుల పండుగ,బోనాలు శోభయాత్ర గ్రామ ప్రధాన విధుల గుండా అంగరంగ వైభవంగా కొనసాగింది.ఆదివారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కుస్తిపోటిలు నిర్వహించారు.ఈ కుస్తిపోటిల్లో తెలంగాణ,మహారాష్ట్ర,కర్ణాటక, మలయోదులు పాల్గొన్నారు.అదివారం పెద్ద ఎత్తున అన్నదాన ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ కుస్తిపోటిల్లో గెలుపొందిన ప్రథమ బహుమతి 9999 రూ,ద్వితీయ బహుమతి 5555 రూపాలు,ఆలయ కమిటీ,గ్రామ కమిటీ వారు అందజేశారు.ఈ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండడానికి తానూర్ ఎస్సై షైక్ జుబేర్, ఆధ్వర్యంలో పోలీస్ గట్టి బందోబస్తును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడకే మాధవ్ రావ్,మాజీ సర్పంచ్లు చంద్రకల శ్రీనివాస్ రెడ్డి,శంకర్ మాజీ ఎంపీటీసీ, సురేష్ పటేల్, నాయకలు డి.నగేష్, విట్టల్, మాధవ్ రావ్,ముత్యం రెడ్డి నాగేష్ పటేల్, జ్ఞానేశ్వర్, నర్సారెడ్డి,శంకర్, రాజు, బాలాజీ, నర్సి రెడ్డి, పాషా, షాదుల్ సద్దాం, ఆలయ కమిటి, గ్రామ కమిటీ గ్రామస్తులు, యువకులు, వివిధపార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## మొదలైన సమ్మక్క సారలమ్మ బంగారం మొక్కులు



**ప్రజాపక్షం/కాసిపేట:**తెలంగాణలో రెండేళ్లకు ఒక సారి వచ్చే మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా భక్తులు ముందస్తు మొక్కులు చెల్లించుకుంటున్నారు. కాసిపేట మండలంలోని కిరాణం దుకాణాల్లో బుధవారం భక్తులు నిలువెత్తు బంగారం (బెల్లం) తూకం వేయించుకొని తమ భక్తిని చాటుకున్నారు. మందమర్రి, కాసిపేట మండలాల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు మండల కేంద్రానికి చేరుకుని నిలువెత్తు బంగారం కొనుగోలు చేసేందుకు క్యూ కట్టారు. దీంతో ఆయా ప్రాంతాల్లో భక్తుల సందడి నెలకొంది. జాతర సమయంలో విపరీతమైన జన సందోహం ఉండే అవకాశం ఉన్నందున ముందస్తుగానే మేడారం వెళ్లి మొక్కులు తీర్చుకుంటున్నామని భక్తులు పేర్కొన్నారు. తమను నిండు నూరేళ్లు చల్లగా కాపాడాలని వేడుకొంటూ భక్తులు ఇప్పటికే గ్రామాల్లో సమ్మక్క పండుగను నిర్వహించుకుంటున్నారు.

## యువజన సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**స్థానిక మహాలక్ష్మి ఆలయ ప్రాంగణంలో శ్రీ ఓంకారేశ్వర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల్లో సంఘం అధ్యక్షుడిగా కూన సందీప్,ఉపాధ్యక్షుడిగా అనుముల అరుణ్ కుమార్,గొజ్జ నితీష్ ఎంపికయ్యారు.అలాగే ప్రధాన కార్యదర్శిగా చుక్క సాయి కృష్ణ,కోశాధికారిగా సల్ల రాము,సహ కోశాధికారిగా కూన ప్రశాంత్ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ యువతను ఏకం చేసి సంఘం ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని,ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు.తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు,స్థానిక యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన సిడిపిఒ అంగన్‌వాడీ టీచర్లు



**ప్రజాపక్షం/ఖానాపూర్:**ఖానాపూర్ పట్టణం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సిడిపిఓ శ్రీలత అంగన్వాడీ నాయకులు,ఈ సందర్భంగా వారు నూతన సంవత్సరం పురస్కరించుకొని ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని వారిని శాలువతో సత్కరించి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశామని తెలిపారు.అదేవిధంగా అంగన్వాడీలో ఉన్న సమ్స్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళమని దానికి వారు సానుకూలంగా స్పందించి, ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె సంపూర్ణ,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకురాలు



**ప్రజాపక్షం/ముధోల్ :**ముధోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్కే విఠల్ రెడ్డి కుమార్తె అప్పం సులోచన ఇటీవల అనారోగ్య కారణలతో మరణించడంతో నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు పడకంటి రమాదేవి ఆదివారం ఆయన్నను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.కష్టకాలంలో ధైర్యంగా ఉండి కుటుంబానికి అండగా నిలవాలన్నారు.భగవంతుని ఆమె ఆత్మకు శాంతి కలిగించాలని ఆకాంక్షించారు.ఈ కర్యక్రమంలో ఆమెతో పాటు సుదర్శన్ పటేల్, గంగారెడ్డి, కాసారం శ్రీకాంత్,గంగ భూషణ్, సుధాం రాథోడ్, సంపత్ పటేల్, గంగాధర్, అక్షయ్ పటేల్, సాయిలు, గణేష్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జామ్ సర్పంచ్ రవళి విలాస్ దంపతులకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/సారంగాపూర్:**సారంగాపూర్ మండలంలోని జామ్ గ్రామ సర్పంచ్ కరిపే రవళి విలాస్ దంపతులను ఆదివారం నిర్మల్ ఉమ్మడి పరిషత్ మాజీ అధ్యక్షుడు వి.సత్యనారాయణ గౌడ్ ఘనంగా సన్మానించారు.గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తూ గ్రామాన్ని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలని సూచించారు.కులాలకు మతాలకు,రాజకీయాలకతీతంగా ప్రజలతో మమేకమై వ్యక్తిగత,సామాజిక సేవలు అందించడంలో ముందుండాలని పేర్కొన్నారు.